News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :52 | ఖమ్మం | గురువారం, ఏప్రిల్ 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాహుల్ తెలంగాణకు వచ్చి హామీలు ఇచ్చారు... వాటిని అమలు చేసి చూపించాం

- అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు
- గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామన్న రేవంత్ రెడ్డి



తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా కుల గణనతో సహా పలు హామీలు ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారం వాటిని తమ రాష్ట్రంలో అమలు చేసి చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతి ఒడ్డున సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

వివరాలు 2లో..

# చుంచుపల్లి మండలంలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు




- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న పంచాయతీ మండలాధికారుల పై చర్యలు తీసుకోవాలి.
- అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న అధికారులు.

వివరాలు 2లో..

- భద్రాచలంలో సంఘటన విద్యానగర్లో పునరావృతం చోటు చేసుకుంటే పరిస్థితి ఏంటి ?
- భద్రాచలంలో పంచాయతీ అధికారుల సహకారంతోనే ఘోర సంఘటన
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడమేనా పంచాయతీ అధికారుల పని.
- నిర్మాణాలు నిలుపుదల చేస్తామంటూనే పూర్తి అయ్యే వరకు సహకరిస్తున్న పంచాయతీ మండల అధికారులు.




## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని అతలాకుతలం చేసిందని విమర్శ
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసం హరిం చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఆ బిల్లును కేంద్రానికి పంపించారు... దానిపై చర్యలేవి?



- బీసీ రిజర్వేషన్లను పెంచుతూ బిల్లును పంపించారన్న రాహుల్ గాంధీ
- ఆ బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శ
- తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించామన్న రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

## యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది

- ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందన్న హరీశ్
- తెలంగాణను కేసీఆర్ నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శలు



వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

- ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శ
- చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మోదీని గాడ్సేతో పోల్చారని వ్యాఖ్య
- తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్ రెడ్డి తన ఎన్నికల

వివరాలు 2లో..

# ముదురుతున్న మంచు కుటుంబ వివాదం

- జల్‌పల్లిలోని నివాసంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన మనోజ్
- గేట్లు తెరవకుండా విష్ణు అనుచరులు అడ్డుకోవడంతో ధర్నా

మంచు కుటుంబ వివాదం మళ్లీ ముదురుతోంది. హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం లోపలికి ఆయన రెండో కుమారుడు మనోజ్ వెళ్లేందుకు ప్రయత్నించగా.. పెద్ద కుమారుడు విష్ణు అనుచరులు అడ్డుకోవడం హైడ్రామాకు దారి తీసింది. కొద్దిసేపు ధర్నా చేసిన మనోజ్.. తర్వాత వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో మనోజ్ జల్‌పల్లిలోని నివాసానికి వచ్చారు. అప్పటికే విష్ణు అనుచరులు గేటుకు ఇనుప గొలుసులు కట్టి మూసేశారు. లోపలికి అనుమతించాలని, తన వస్తువులు, కుక్కపిల్లల్ని తీసుకెళ్తానని మనోజ్ చెప్పినా గేట్లు తెరవలేదు. ఇంట్లో

వివరాలు 2లో..



## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు



- జగన్ లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్న రవీంద్ర
- డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం చేసుకున్నారని మండిపాటు
- నూతన ఎక్సైజ్ పాలసీకి తాము శ్రీకారం చుట్టామని వెల్లడి

వివరాలు 2లో..

## బ్యాలెట్ బెస్ట్.. ఈవీఎంల విధానమే మోస పూరితం



ప్రపంచంలోని అన్ని దేశాలు ఈవీఎం లను వదిలేసి బ్యాలెట్ వైపు వెళ్తున్నాయని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇవాళ అహ్మదాబాద్ లో జరిగిన న్యాయ్ పథ్ కార్యక్ర´మంలో ఆయన మాట్లాడారు. ఈవీఎంల ద్వారా

వివరాలు 2లో..

# చుంచుపల్లి మండలంలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09,** చుంచుపల్లి మండలం లో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు అధికారుల అండదండలతో జోరుగా కొనసాగుతున్నాయి. చుంచుపల్లి మండలం పరిధిలో విద్యానగర్ రాంనగర్ నంద తండా రామాంజనేయ కాలనీ ఎన్ కె నగర్ భదవత్ తండా గ్రామ పంచాయతీ పరిధిల లో భారీ అక్రమ బహుళ అంతస్తులు జి ప్లస్ త్రీ నిర్మాణాలు జరుగుతున్న పంచాయతీ అధికారులు కానీ మండల అధికారులు కానీ పట్టించుకోకపోవడం తో అక్రమ నిర్మాణదారుల కు హద్దే లేకుండా పోయింది .మెయిన్ రోడ్డు మీదనే ఇంత భారీ కట్టడం అనుమతులు లేకుండా నిర్మిస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం తో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలంలో బహుళ అంతస్తుల భవనం కూలిపోయిన సంఘటన మన కళ్ళముందే మెదులుతుంది. ఇటువంటి అక్రమ బహుళ అతస్తుల నిర్మాణాలకు సహకరిస్తున్నది పంచాయతీ మండలాధికారులే కదా. నేను కచ్చితంగా ఉంటాను కచ్చితంగా పనులు చేస్తాను అంటూనే అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న పంచాయతీల సెక్రటరీలు మండలాధికారులు. వార్తా తరంగాలు జాతీయ దినపత్రిక ప్రతినిధి వివరణ కోరక నోటీసులు అందజేస్తామని అంటూ కాలయాపన చేస్తున్నారు. నోటీసులు అందజేసి అక్రమ నిర్మాణాలకు సహకరించుడేనా పంచాయతీ సెక్రటరీల పని. అనుమతులు లేని నిర్మాణాలు ఆపాల్సిన పంచాయతీ సెక్రెటరీ నోటీసులతో సరిపెట్టడంతో బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి.కొన్ని నెలలుగా చెబుతున్నారే కానీ నోటీసులు అందజేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నోటీసులు ఇస్తాం అంటూ కాలయాపన చేస్తూ పరోక్షంగా అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారు తప్ప వారు చేయాల్సిన పని చేయకపోవడం వారికి సహకరించడం తప్ప వారు చేసేదేమీ లేదన్న రీతిగా వ్యవహరిస్తున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 యాక్టు అమల్లో ఉన్న సంగతే మర్చిపోయి నిర్మాణాలు జోరుగా మండల అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. కనీసం నోటీసులు అందజేయాల్సిన పంచాయతీ కార్యదర్శి ఇప్పటివరకు కూడా వారికి నోటీసులు అందజేయకుండా అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులే వారికి వెసులుబాటు కల్పిస్తూ పూర్తిగా సహకరిస్తుండడం నిర్మాణదారులకు ఆడింది ఆట పాడింది పాటగా మండలంలో కొనసాగుతుంది. నోటీసులు అందజేయాల్సిన

అధికారులు మాకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో అక్రమ నిర్మాణాలు జోరు అందుకున్నాయి ఇప్పటికైనా మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయవల సిందిగా కోరుతున్నా ప్రజలు. బహుళ అంతస్థుల నిర్మాణాలకు సహకరిస్తున్న పంచాయతీ మండలాధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహుళ అంతస్తుల జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని భద్రాచలంలో జరిగిన సంఘటన చుంచుపల్లి మండలంలో జరగకుండా చూడాలని చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఉపయోగం ఉండదని సంఘటనలు జరిగాక హడావుడి చేస్తే ఏమి ఉండదని పలువురు కోరుచున్నారు

## రేవంత్ రెడ్డి ఆ బిల్లును కేంద్రానికి పంపించారు... దానిపై చర్యలేవి?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల రిజర్వేషన్లను పెంచుతూ కేంద్రానికి బిల్లు పంపించగా, దానిపై కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్స్‌రే తీయాలని అన్నారు.

దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా లేదని ఆరోపించారు. చనిపోయాక తన గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరమని, తాను అనుకున్న పనులు పూర్తిచేశాక ప్రజలు తనను మరిచిపోయినా ఫర్వాలేదని అన్నారు. తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించారని, దీని ఆధారంగా రిజర్వేషన్లు పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంత ఉందో తెలుస్తుందని, ఈ విషయంలో దేశానికి తెలంగాణ దారి చూపిందని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనను తొలగిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉంటే, సంపద మాత్రం వారి చేతిలో లేదని అన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరితే తిరస్కరించారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి అని విమర్శించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. వాటిని కేవలం ఇద్దరు వ్యాపారవేత్తలకే అప్పగిస్తున్నారని విమర్శించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అక్రమాల ద్వారా గెలిచిందని ఆరోపించారు. ఆరెస్సెస్, బీజేపీ నిత్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు.

## బ్యాలెట్ బెస్ట్.. ఈవీఎంల విధానమే మోస పూరితం

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికలంటేనే మోస పూరితమని అన్నా రు. అన్ని దేశాలూ ఈవీఎంలను వీడుతుంటే మనం మాత్రం వాడుతున్నామని అన్నారు. బ్యాలెట్ కావాలని యువత ఉద్యమించేందుకు సిద్ధమవుతోందని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తోందని ఆరోపించారు. మొన్న జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో మోసం ద్వారా ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికార పార్టీకి మేలు చేకూర్చేలా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శించారు. "మహారాష్ట్రలో ఏం జరిగింది. మేము ఈ అంశాన్ని ప్రతిచోటా లేవనెత్తాం. రాహుల్ గాంధీ ఈ అంశాన్ని బలంగా లేవనెత్తారు. వారు ఎలాంటి ఓటర్ల జాబితాను తయారు చేశారు. మహారాష్ట్ర ఎన్నికలు ఒక మోసం. హర్యానాలో కూడా అదే జరిగింది" అని అన్నారు. బీజేపీ 90% సీట్లు గెలుచుకుందని, ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. పదకొండేండ్లుగా అధికార పార్టీ మోసానికి పాల్పడుతోందని, రాజ్యాంగ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అంతమొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తన అనుకూల పెట్టుబడి దారుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. కొంతమంది ఆశ్రిత పెట్టుబడిదారులకు వనరులను అప్పగించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు.

ఈ ధోరణి ఇలాగే కొనసాగితే మోదీ ప్రభుత్వం దేశాన్ని అమ్మేసి వెళ్లిపోతుందని ఆరోపించారు. మత తత్వాన్ని రెచ్చగొట్టేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఐదు వందల ఏండ్ల క్రితం జరిగిన ఘటనలను లేవనెత్తుతున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం,

ఎల్పిజి సిలిండర్ ధరను పెంచడాన్ని ఖర్గే తప్పుపట్టారు. అంతకుముందు, ఫిబ్రవరి 2023 రాయ్‌పూర్ సమావేశాల తర్వాత మరణించిన కాంగ్రెస్ సభ్యులకు నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

గత ఏడాది డిసెంబర్‌లో మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్టీ ఘనంగా నివాళు లర్పించింది. సమావేశంలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు హాజరయ్యారు.

# ముదురుతున్న మంచు కుటుంబ వివాదం

- మొదటి పేజీ తరువాయి

మోహన్‌బాబు, విష్ణు లేరని..వారు చెబితేనే గేట్లు తెరుస్తామంటూ బదులిచ్చారు. ఆగ్రహం వ్యక్తం చేసిన మనోజ్.. గేటు ముందు ఎండలో గంటసేపు భైఠాయించారు. తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విష్ణుపై విమర్శలు చేశారు.

**భైరవం పోటీతో కన్నప్ప వాయిదా: మనోజ్**

విష్ణు రోజురోజుకూ దిగజారుతున్నారని, తనపై కోపం ఎలా తీర్చుకోవాలో తెలియక ఏవేవో చేస్తున్నారని మనోజ్ ఆరోపించారు. "నాకు ఆస్తులేవీ వద్దని, విష్ణుకు ఏం కావాలో తీసుకోవాలని మా అమ్మకు స్పష్టంగా చెప్పాను. కన్నప్ప సినిమాకు పోటీగా నేను నటించిన భైరవం విడుదల చేద్దామనుకున్నాం. విష్ణు వెంటనే కన్నప్ప విడుదల వాయిదా వేశారు. నా వస్తువులను, మూడు కుక్కపిల్లల్ని తీసుకెళ్లడానికి ఇంటికి వెళ్తే లోనికి రానివ్వలేదు. లోపల 25 మంది రౌడీషీటర్లు తప్ప ఇంకెవరూ లేరు. నా ఇంట్లోకి నేను వెళ్లడానికి ఆర్డరు కావాలంటున్నారు.

జల్‌పల్లి నివాసంలో మేమిద్దరం ఉండొచ్చని హైకోర్టు ఆదేశాలిచ్చింది. నేను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగానే అంతా ధ్వంసం చేశారు. రాచకొండ కమిషనర్ బైండోవర్‌ను విష్ణు ఉల్లంఘించారు. నాపై జరుగుతున్న దౌర్జన్యాలపై ఫిర్యాదు చేసినా.. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోవట్లేదు" అని మనోజ్ పేర్కొన్నారు.

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

## యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది

- మొదటి పేజీ తరువాయి

ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతో త్సవ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోందని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందని స్పష్టం చేశారు. ఆనాడు ఎల్ఆర్ఎస్ ఉచితం అని చెప్పారు... ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు అని హరీశ్ రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు గురించి చెప్పాలంటే మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ అని విమర్శించారు. రైతు బంధు, రుణమాఫీపై ముఖ్యమంత్రి చెప్పేవన్నీఅబద్ధాలేనని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెలంగాణను నిలబడితే, రేవంత్ రెడ్డి పడగొట్టారని హరీశ్ రావు పేర్కొన్నారు. జీఎస్టీ వాటా తగ్గిందంటే అందుకు కారణం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది... రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం... ఆగం ఆగం అని విమర్శించారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు.అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలంటూ ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్ తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేసింది.క్యాట్‌లో ఏఐఎస్ అధికారి శివశంకర్ కంటెంప్ట్ పిటిషన్

క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదంటూ ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలని, నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ గడువు కోరడంతో నాలుగు వారాల్లో ఉత్తర్వులు ఇవ్వాలని మరోసారి క్యాట్ ఆదేశించింది.

## మాజీ మంత్రి కాకాణికి హైకోర్టులో షాక్

- మొదటి పేజీ తరువాయి

:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్ ను నిరాకరించింది. పోలీసుల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన మరో పిటిషన్ (క్వాష్ పిటిషన్)పై విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

- మొదటి పేజీ తరువాయి

రథసారథిగా నియమించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. లోకేశ్ యువగళం పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారని, అది పార్టీ విజయానికి దోహదం చేసిందని వర్మ అన్నారు. అంతేకాకుండా పార్టీ భవిష్యత్తు కోసం 2047 ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లోకేశ్ నాయకత్వానికి కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

మంత్రి నారా లోకేశ్ చాలాకాలంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, పల్లా శ్రీనివాసరావు ఏపీ టీడీపీ చీఫ్ గా ఉన్నారు.

## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు

ఎక్సైజ్ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్... లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారని చెప్పారు. కొత్త ఎక్సైజ్ పాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని దుయ్యబట్టారు. తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీలో నిర్వహించిన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిస్టిలరీల దగ్గర నుంచి మద్యం షాపుల వరకు మొత్తం హస్తగతం చేసుకున్నారని రవీంద్ర మండిపడ్డారు. జే బ్రాండ్ మద్యంతో లివర్, కిడ్నీ సమస్యలతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. డ్రా నిర్వహించి అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాలను కేటాయించామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ఈగిల్ టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు.

## రాహుల్ తెలంగాణకు వచ్చి హామీలు ఇచ్చారు... వాటిని అమలు చేసి చూపించాం

- మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీ కులగణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు తెలంగాణలో పాదయాత్ర చేసిన సమయంలో చెప్పారని గుర్తు చేస్తూ, వాటిని అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర...

**దళిత,గిరిజన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మెస్ చార్జీలను తక్షణం చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్.**



**సి కె న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పథకం ప్రవేట్ స్కూల్ లకు బకాయి పడ్డ నిధులను తక్షణం విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం అని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం గత 25 సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం పేరుతో జిల్లాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివించే పథకం ఇది. దీనివలనా ఇప్పటివరకు వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి, ఉద్యోగ అవకాశాలు పొందారు. ఇటువంటి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చి రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నది. అందుకే గత ఏడాదిన్నర కాలంగా ప్రవేటు పాఠశాలలకు మెస్ చార్జీలు,స్కాలర్ షిప్ రూపంలో బకాయి పడ్డ 130 కోట్లు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నది. ఈ పథకం రద్దు అయితే దళిత, గిరిజన పిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దళిత గిరిజన ప్రజలు స్పందించి ఉద్యమను ఉధృతం చేయాలని, గిరిజన సంఘాలు చేస్తున్న ఆందోళన, పోరాటాల్లో భాగస్వాములు కావాలని భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు

# విద్యారంగ సమస్యలపై పోరాడిన ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులు కొట్టివేత...

**ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 09,** విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న క్రమంలో ప్రభుత్వం బనాయించిన కేసు తొమ్మిది సంవత్సరాల తర్వాత నేడు కొట్టివేసి ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని నిర్దోషులుగా గుర్తించిందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 2016 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర చేపట్టి పదిహేను రోజులపాటు పద్దెనిమిది మండలాలు పద్నాలుగు వందల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసి హాస్టల్ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేశామని యాత్ర ముగింపు సందర్భంగా ఏజెన్సీ పరిధిలో ఉన్న హాస్టల్ విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఐటిడిఏ అధికారులు ఏజెన్సీ విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ నాయకత్వం కలిసి సమస్యలు వివరించే ప్రయత్నం చేయగా ఆనాటి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించిందని ఆయన తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు, భద్రాచలం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పని చేసిన కొండ చరణ్ మడకం సతీష్ లను వారం రోజులపాటు జైల్లో ఉంచారని తెలియజేశారు. 2016లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తాము జైల్లోనే చేసుకున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొమ్మిది సంవత్సరాల పాటు విచారణ జరిపి ఈరోజు భద్రాచలం కోర్టు కేసు కొట్టి వేసిందని తెలియజేశారు. కేసు కొట్టివేయడానికి సహకరించిన అడ్వకేట్ ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఆనాడు ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర ఫలితంగా ఏజెన్సీ హాస్టల్ విద్యార్థులకు ఆర్వో వాటర్ ప్లాంట్, విద్యార్థులకు వైద్య సదుపాయం అందించడానికి స్థానికంగా ఏఎన్ఎం లను ఏర్పాటు చేశారని, విద్యార్థులకు మెడికల్ చెకప్ కోసం 105 వాహనాన్ని ఏర్పాటు చేశారని నోట్ బుక్స్ యూనిఫామ్ అందించారని ఆయన గుర్తు చేశారు.

# విద్యార్థులకు యూనిఫాం సకాలంలో పూర్తి చేసి అందించాలి.

**భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి.రమ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 09,** భద్రాచలంలోని మండల వనరుల కేంద్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫామ్ క్లాత్ ను ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు యూనిఫామ్ కుట్టుటకు అందజేసినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు ప్రతి పాఠశాలకు వెళ్లి ప్రతి విద్యార్థి యొక్క కొలతలు తీసుకుని వాటిని ఒక రికార్డు నమోదు చేసుకున్న తరువాత మాత్రమే యూనిఫామ్ కుట్టడం మొదలు పెట్టాలని సూచించారు. యూనిఫామ్ సకాలంలో పూర్తిచేసి ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో 6,7 తరగతుల బాలురకు ప్యాంట్లు కుట్టాలని అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి కనుక వీటిని అమలు పరచాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఓ జూపల్లి జగదీష్ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు పనిని తనిఖీ చేస్తారని పాఠశాలల వారీగా యూనిఫామ్ తయారుచేసి సమాచారాన్ని రికార్డు నందు భద్రపరచు కొనవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్ట్రాంగ్ టీచర్ టి. రామ కృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి అర్ పి లు, మండల వనరుల కేంద్ర సిబ్బంది, ఐకెపి సిబ్బంది, ఎస్ హెచ్ జి సభ్యులు దాసు, సునీత మరియు ఇతరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌ను రూ. 25.41 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి..



**రైలు వినియోగదారులకు సౌకర్యం మరియు సౌలభ్యం అందించడానికి శర వేగంగా కొనసాగుతున్న పనులు.**






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 09,** భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024 లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధి కి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం :**

భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి. ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపం లోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్ మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు మరియు ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ మరియు భద్రాచలం రోడ్ - సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గు రవాణాను సులభతరం చేయడం మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం సుమారు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్ మరియు మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది.

నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి-4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. డోర్నకల్-మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది.

భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి/ముగిస్తాయి మరియు 2 రైళ్లు ఆగుతాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు :

స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి.
ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.
ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్టు %ఒ% 01 ఎస్కలేటర్ ఏర్పాటు.
ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.
ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.
ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.
వెయిటింగ్ హాల్ అభివృద్ధి.
స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల.
స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ.
ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి.
ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి.
అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు





# సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే

**జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 09,** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు లో ఏప్రిల్ నెలలో 18, 19 తారీకులలో రామంతపూర్ లో క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, మే నెలలో మేడ్చల్ లో ఎక్విప్డ్ పోటీలకు, మన జిల్లా నుండి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ఎంపిక చేయుటకు గాను, బుధవారం భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని తెలిపారు. భద్రాచలంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ను అందరూ ఉపయోగించు కోవాలని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ



ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, లకావత్ వెంకటేశ్వర్లు, భీమవరపు వెంకటరెడ్డి , గాదె మాధవరెడ్డి, కురునాల వెంకటేశ్వర్లు, రంగారావు మరియు క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి వడ్డెర కాలనిలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన, దుబ్బాక ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి







**ఏప్రిల్ 09 ( సీ కే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలోని వడ్డెర కాలనిలో %చీ=జు+టా% నిధులు, 15, లక్షల రూపాయలతో, సిసి రోడ్లు మంజూరుయ్యాయి మాత్మ గాంధీ జాతీయ ఉపాధి కింద మంజూరైన సీసీరోడ్ల పనులను, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, రెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ పరమేష్, ఉపాధ్యక్షులు, మండల్ జనరల్ సెక్రెటరీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కిసాన్ సెల్ అధ్యక్షులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే....

**సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు.**
**స్థానిక సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే.**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 09,** పరిపాలించే పాలకులు మారిన ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణం 20వ వార్డు ఎమ్మెల్యే కాలనీలో జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఏండ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడం లో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కొత్త పింఛన్లు మంజూరు కాలేదని ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు . ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అదే బాటలో ఈ ప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో,కాలనీలలో రోడ్లు, డ్రైన్లు, కరెంటు, తాగునీరు, కరెంట్ స్తంభాలు, మొదలగు మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో వచ్చిన సమస్యలపై ప్రజలను కదిలించి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి డి కనక శ్రీ శాఖ కార్యదర్శిలు కాకా రమణ, జి నాగలక్ష్మి సభ్యులు మంగమ్మ,చుక్కమ్మ, చోటిమా రాధ,హైమావతి, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..






**నిర్వహించిన భద్రాద్ర కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 09,** ఎన్.ఎస్.యు.ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ నందు విద్యార్థిని విద్యార్థులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించిన భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పక్షపాతం లేకుండా విద్యార్థులు అందరి పక్షాన పోరాడిన చరిత్ర ఎన్.ఎస్.యు.ఐ కి ఉందని తెలియజేశారు, అంతేకాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా విద్యార్థులందరూ పోరాడిన స్ఫూర్తి ఎన్నటికి మరువలేనిదని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో విద్యార్థులకు మరియు ప్రభుత్వాని కి మధ్య వారిదిగా ఉంటూ విద్యార్థుల పక్షాన విద్యార్థులకు రావాల్సినటువంటి హామీలను నెరవేర్చడంలో ఎన్.ఎస్.యు.ఐ కీలకంగా వ్యవహరిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు లావుడియా గౌతం, కాటి సందీప్, మోక తేజస్ కృష్ణ, కాటి సంతోష్, షేక్ షాను, తరుణ్ సింగ్, యువజన కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ ఉపాధ్యక్షులు జినుగు అరుణ్, కొత్తగూడెం పట్టణ ఉపాధ్యక్షులు ఉర్సు శివ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- **పట్టణ పేదరిక నిర్మూలనకు పాలకులు కార్యాచరణ రూపొందించాలి.**
- **ఉపాధి హామీ పథకాన్ని పట్టణ పేదలకు వర్తింప చేయాలి.**
- **అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాస పథకం అందించాలి.**
- **సిపిఐ శత వసంతోత్సవాలు పార్టీ విస్తరణకు దోహదపడాలి.**
- **సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 09,** పాల్వంచ: అధికారం చేపట్టిన నుంచీ ధరలు అమాంతం పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ పరిధిలోని ఒడ్డుగూడెం సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తను ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి పేదోడి కష్టార్జితాన్ని తన మిత్రులైన ఆదా నీ అంబానీ లాంటి అనేక కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టటమే తన ధ్యేయంగా పెట్టుకొని పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు గ్యాస్ ధరలు 225% పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు పాలకులు కార్యచరణ రూపొందించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నట్టు పట్టణ ప్రాంతాల్లో ఉండే పేదలకు వర్తింపజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకం లో పైరవీలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కోరారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ సీపీఐ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ నాయకులు మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రామాచారి, శ్రీను, నాగమణి, కృష్ణవేణి, లక్ష్మి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.
అనంతరం ఒడ్డుగూడెం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా జి రవి, సహాయ కార్యదర్శిగా మడుపు వెంకట్ తో పాటు 15 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట) దేవాలయంలో వైభవంగా 16 రోజుల పండుగ.

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 09,**పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానం లో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయం పూజారులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారా చార్యులులి ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు.పూజారులు పట్టు కండువాతో కొత్వాలను సత్కరించి, ఆశీర్వచనం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, బండి అంబేద్కర్, ధర్మపురి రాము, కంఠాల వెంకన్న, పసుమర్తి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్ పంపిణి : చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**ఏప్రిల్ 09 (సి కె న్యూస్) చేగుంట** ,అనారోగ్య కారణాలతో మరియు రోడు ప్రమాదాలతో మెరుగైన శాస్త్ర చికిత్సల కోసం ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామానికి చెందిన కొంతారి అరవింద్ కు ప్రభుత్వ సీఎం రిలీఫ్ సహకారం కోసం అప్లై చేసుకున్న గా తనకి ప్రభుత్వం రూ. 60 రూపాయల సీఎం రిలీఫ్ సహాయనిధి ద్వారా మంజూరయ్యిందని వారు తెలిపారు. మంజూరైన చెక్కును బుధవారం లబ్ధిదారునికి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.
ఈ కార్యక్రమం లో చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల విన్ కుమార్, రెడ్డిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మేకల పరమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రటరీ మొజామిల్, కొండి శ్రీనివాస్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు సయ్యద్ ఉస్సమొద్దీన్, ఉపాధ్యక్షులు బొల్లా ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సాయికుమార్ గౌడ్, యూత్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, కన్యారం సతీష్, గ్రామ అధ్యక్షుడు నరసింహ చేన్నసేన, నాగరాజు, బలరాం, శ్రీనివాస్, నదీమ్, నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ వార్డు స్థాయిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 09,**
భద్రాచలం పట్టణంలో జరిగిన బీజేపీ క్రియాశీలక సభ్యుల సమ్మేళన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు హామీలను అమలు పరచకుండా, ప్రజలకు నష్టం కలిగించే విధంగా పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెచ్చరిల్లుతున్నాయని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.
ఇక కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్, జన ధన్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాయని తెలిపారు.ఈ సందర్భంగా, ప్రతి వార్డులో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని, ప్రజలకు ఈ పథకాల లబ్ధిని వివరించాలని, అలాగే ఏప్రిల్ 14 డా బి ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, సి.హెచ్ వెంకన్న, పిసికేశవ్, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్య నారాయణ, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, అల్లాడి వెంకటేశ్వర రావు, అల్లాడి వెంకట సుబ్బారావు, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, పానిపూరీ శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ శోభాయాత్ర విజయవంతమైన సందర్భంగా పోలీసు అధికారులను సన్మానించిన హిందూ వాహిని

**షాద్ నగర్ ఎసిపి రంగస్వామి, సీఐ విజయ్ కుమార్ లను కలుసుకున్న హిందు వాహిని నేతలు**





**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 9** శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన శ్రీరామ శోభా యాత్ర విజయవంతం కావడంలో పోలీస్ శాఖ వారు క్రియాశీల పాత్ర పోషించారని హిందు వాహిని నాయకులు పోలీసు శాఖ అధికారులను సన్మానించారు. శోభయాత్రకు పూర్తి బందోబస్త్ కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి, షాద్ నగర్ టౌన్ సీఐ విజయ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేశ్, హిందు వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్,హిందు వాహిని జిల్లా కో కన్వీనర్ సల్ల మహేష్,అమ్మాపూర్ శేఖర్ గౌడ్,పద్మ వెంకటేష్, శివశంకర్, రఘు,శ్రీనాథ్,ఆర్కే,అజయ్,శ్రీను,భరత్, శివ పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఏప్రిల్ 09 ( సీ కే న్యూస్) చేగుంట. చేగుంట పట్టణకేంద్రానికి చెందిన గడ్డమీది స్వరూప అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న అయిత పరం జ్యోతి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి స్వరూప మరణించిన వివరాలను అడిగి తెలుసుకొని. ఈ సందర్భంగా తనవంతుగా,ఆర్థిక సాయంగా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత పరంజ్యోతి, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్, గడ్డమీది సత్యనారా యణ, నరేందర్, చిట్టమైన సత్యనారాయణ, స్వామి, బాసం రాయిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## రీరామ శోభాయాత్ర విజయవంతమైన సందర్భంగా పోలీసు అధికారులను సన్మానించిన హిందూ వాహిని

**షాద్ నగర్ ఎసిపి రంగస్వామి, సీఐ విజయ్ కుమార్ లను కలుసుకున్న హిందు వాహిని నేతలు**





సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 9 శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన శ్రీరామ శోభా యాత్ర విజయవంతం కావడంలో పోలీస్ శాఖ వారు క్రియాశిల పాత్ర పోషించారని హిందు వాహిని నాయకులు పోలీసు శాఖ అధికారులను సన్మానించారు. శోభయాత్రకు పూర్తి బందోబస్త్ కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి, షాద్ నగర్ టౌన్ సీఐ విజయ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేశ్, హిందు వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్,హిందు వాహిని జిల్లా కో కన్వీనర్ సల్ల మహేష్,అమ్మాపూర్ శేఖర్ గౌడ్,పద్మ వెంకటేష్, శివశంకర్, రఘు,శ్రీనాథ్,ఆర్కే,అజయ్,శ్రీను,భరత్, శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


**50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ది**




సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీ సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని, అందుకే వేగవంతంగా ప్రభుత్వం చెక్కులు మంజూరు చేస్తోందని అన్నారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వామి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, మాజీద్, గౌసుద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు డి మహిళమృతి కొండాపురం గ్రామం వద్ద





**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**

యాదాద్రి జిల్లా:- మూటకొండూరు మండలం కొండాపురం గ్రామం వద్ద కారు ఢీకొని మహిళ మృతి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందిలి...గుడ్డేటి నరసమ్మ (60) సం" కొండాపురం. చెందిన మహిళగా గుర్తింపు

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

- సమసమాజ నిర్మాణంకోసం పోరాడిన నేతలే నేటి తరానికి ఆదర్శం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు.
- ఘనంగా శేషగిరిరావు విగ్రహ పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహావిష్కరణ.
- ఎరుపుమయమైన రుద్రంపూర్ కార్మిక ప్రాంతం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 09,**

కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంత రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్లో పునర్నిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బందెల నర్సయ్య విగ్రహాన్ని బుధవారం వారు ఆవిష్కరించారు. తొలుత నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులిర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సింగరేణి ప్రధాన కార్యాలయం లో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొరల కార్మికుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఈ ప్రాంతంలో బ్రిటీష్ దొరల నిరంకుశపాలనకు, రజాకార్ల దొపిడి వ్యవస్థ నిర్మూళనకోసం పోరాడిన ధీశాలి శేషగిరిరావు అని, అజ్ఞాత దళానికి నాయకత్వం వహించి పోరాడన్నారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో ఎనిమిది గంటల పనివిధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజలకోసం పోరాడిన శేషగిరిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య, పాపయ్యలు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య సీపీఐ, ఏఐటీయూసీలో రాష్ట్ర స్థాయికి ఎదిగారని, కొత్తగూడెం ప్రాంతాల్లో పార్టీ, యూనియన్ విస్తరణకు ఎనలేని కృషిచేశారన్నారు. గని కార్మిక ఉద్యమాలకు, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో విజయాలు సాదించారన్నారు. సి హెచ్ పి ఎస్ జిల్లా నేతగా, రాష్ట్ర నాయకుడిగా దళిత వర్గ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎలాంటి నేతను కొత్తగూడెం ప్రాంతం కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలన్నారు. వాసిరెడ్డి మురళి, గనిగళ్ళ వీరస్వామి, తోట రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వర్లు, డీ వెంకన్న, సరెడ్డి పుల్లా రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, జిల్లా సమితి సభ్యులు ధమాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, రమణ మూర్తి, భూక్యా శ్రీను, భూక్యా దస్రు, పోలుమూరిశ్రీనివాస్, లక్ష్మిపత్తి, జక్కుల రాములు, కుమారి హనుమత్ రావు, బరిగల సంపూర్ణ, ఫహీమ్, రత్న కుమారి, మునిగడపు వెంకటేశ్వర్లు, రామచందర్, వెంకటరమణ, మద్దెల శివకుమార్, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, బందెల నరసయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం....... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మంలోని ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ -09 :** అనుమానాస్పద పరిస్థితుల్లో మరణానికి గల కారణాలను తెలుసుకోవడం నేర పరిశోధనలో అత్యంత కీలకమని, ఇటువంటి సమయంలో ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక జూబ్లిపురలోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ భవనంలో ఉన్న ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ పని తీరును సైంటిఫిక్ అధికారిణి డా. వి. నాగలక్ష్మీ, జిల్లా కలెక్టర్ కు పూర్తిగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాల ద్వారా ఫోక్సో, మహిళలపై నేరాలు, ఇతర నేరాల కేసులలో అవసరమైన ఆధారాలు సులభంగా పరిరక్షించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆడియో, వీడియో సరిగ్గా ఉందా లేదా వంటి అంశాలు కూడా ఫోరెన్సిక్ నివేదికలో బయటపడతాయని, సాంకేతిక ఆధారాలతో కేసులు పరిష్కరించేందుకు ఫోరెన్సిక్ నివేదికలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం నిరుపయోగంగా ఉన్న జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ అదనపు భవనాన్ని పరిశీలించి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొని రావాలని, మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి అయూబ్ ఖాన్, సైంటిఫిక్ అధికారి కే. సుధాకర్, ఏ.ఓ. నరసింహా, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# రూ. 41.50 లక్షల గంజాయి కాల్చివేత

**ఐదు ఎక్సైజ్ స్టేషన్లలోని 32 కేసుల్లో పట్టుబడిన గంజాయి దహనం**



**సికె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం జి ల్లాలోని ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన 83 కిలోల గంజాయిని బుధవారం కాల్చివేశారు.ఖమ్మం, ఖమ్మం2, సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుబడిన 83 కిలోల గంజాయిని కాల్చివేయాలని డిస్పోజల్ అధికారి, ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన అదేశాల ఇచ్చారు. ఈ మేరకు

ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌లు ఖమ్మం జి ల్లాలోని తల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ప్రభుత్వ ఆమోదం పొందిన ఏ డబ్ల్యు ఎం ప్రైవేట్ లిటెడ్ కంపెనీలు గంజాయిని కాల్చి వేశారు. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 41.50 లక్షలు ఉంటుందని అధికారులు అంచనాలు వేశారు.

# సమాజంలో విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుంది .....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విద్యార్థిని, విద్యార్దులు ఉన్న అవకాశాలను వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలి..
- బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ -09:** విద్య తోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు మనకు అస్తిత్వం లభిస్తుందని, భవిష్యత్తులో బంగారు బాటకు చదువు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం డా. బీఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. విద్యార్థినిలు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.

బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, విద్యార్థినులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చేందుకు అవసరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని వివరించారు.

జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురికి సహాయం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు.

మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసి ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ప్రతిరోజు మనకు అనేక ఆటంకాలు వస్తాయని, వాటిని ఎలా దాటుతామనే అంశంలో విజేత ఉంటారని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గురుకులాల బాధ్యులు రాజలక్ష్మి , స్వరూప రాణి, ఎన్నార్ై పౌండేషన్ భాధ్యులు రామకృష్ణ, బాబు బాయన్న, కట్టా సాగర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి... సండ్ర



**తల్లాడ ఏప్రిల్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి గృహం నందు వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు..

ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామని,. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు.

ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు .

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి దుర్గిదేవర వెంకటలాల్,టౌన్ అధ్యక్షుడు జివిఆర్ , మైనారిటీ నాయకులు షేక్ యూసఫ్, తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జోనల్ ఛైర్మెన్ లు బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కేతినేని చలపతిరావు, దిరిశాల దాసు రావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు తూము శ్రీనివాసరావు, వజ్రాల రామిరెడ్డి, శెట్టిపల్లి లక్ష్మణరావు, ఇంజం కృష్ణార్జున రావు, చంద్రరావు, కాంపల్లి వంశీ, ఆయిలూరి శివారెడ్డి , ఇనపనురి అంబేద్కర్ , వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, జొన్నలగడ్డ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ గుండ్ల వెంకటేశ్వరావు, గుండ్ల నాగయ్య, ఇజ్జీగాని గోవిందరావు, గరిడిపల్లి రాము, కంపాటీ జమలయ్య, అద్దంకి వెంకటేశ్వరావు, నరసింహ, రామిరెడ్డి, పోతులూరి వెంకట్, తాళ్లూరి నరసింహారావు,వజ్రాల రామిరెడ్డి, అంబేద్కర్, ఉదయ్, సీతారామరెడ్డి, చావ నాగేశ్వరరావు, కట్టా రామారావు,విశనేపల్లి వీరయ్య, రఘు, సత్తుపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు వినుకొండ వెంకటేశ్వరావు యూత్ నాయకులు యూసేన్ , తల్లాడ మండల బి ఆర్ ఆర్ యువజన విభాగం కార్యదర్శి కంపాటి శశి కుమార్, తల్లాడ బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా పమ్మి కృష్ణారావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతమే లక్ష్యం.



**తల్లాడ, ఏప్రిల్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని బుధవారం తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం జి ఎన్ ఆర్ గార్డెన్ నందు తల్లాడ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆపతి వెంకట రామారావు , నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలి అని సూచన చేశారు, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె పదకాలను జనంలోకి తీసుకోని వెళ్లాలని, రాబోయే స్థానిక ఎలక్షన్లో వార్డ్, సర్పంచ్ ల కీ, ఎంపీటీసీ లకి, జడ్పీటీసీ లకి పోటీలో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు, మలేడి వెంకటయ్య, ఉద్దగిరి రామారావు,రాయల రమేష్, యద్దనపూడి శ్రీనివాసు, సంగీతం సాయి చందు, గుండేల గురునాథం, వీరేందర్,నాగేశ్వరరావు, ఎల్లంకి సుధాకర్, కామేపల్లి వీరయ్య,యేము అశోక్, పెరిక కిరణ్, చల్లా నరేష్, చల్లా రాము చల్లా నరసింహారావు గొల్లమందల నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన తోడ్పాటు అందిస్తాం......



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -09:** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ కు అవసరమైన తోడ్పాటు అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

బుధవారం ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్, ట్రస్టు ద్వారా అందించే సేవలను చైర్మన్ మల్లాది వాసుదేవ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. రోటరీ కమ్యూనిటీ సెంటర్ లోని ఖమ్మం రోటరీ క్లబ్ - రోటరీ ఆర్టిఫీషియల్ లింబ్ సెంటర్ ద్వారా వికలాంగులకు కృత్రిమ పాదాలను జైపూర్ టెక్నాలజీ తో గత 15 సంవత్సరాలుగా ఉచితంగా అందిస్తున్నామని, నిరంతరం సాగుతున్న ఈ సేవా స్రవంతి వేలాది జీవితాల్లో వెలుగు నింపుతున్నదని, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉచితంగా సేవలందిస్తున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అలింకో సంస్థ ద్వారా క్యాంపు ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అలింకో సంస్థతో సమన్వయం చేసుకునే అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం ఖమ్మం రోటరీ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోటరీ ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభం అనంతరం అందించే ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

వైద్య పరీక్షల రిపోర్టులు హెల్త్ ప్రొఫైల్ లో నమోదు అయ్యేలా చూడాలని, ఇక్కడి సేవా కేంద్రం ద్వార అందించే సేవలపై ప్రచారం నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో అవసరమైన సహకారం అందిస్తామని, రాబోయే 10 రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలలో నుంచి ఎటువంటి సహాయం అందించే ఆస్కారం ఉందో పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా సేవా కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎన్. రవీంద్రనాథ్, దొడ్డపనేని సాంబశివ రావు, కాళ్ళ పాపారావు, పసుమర్తి రంగా రావు, వల్లభనేని రామారావు, ఏజి భూషణ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తొండపు వెంకటేశ్వరరావు కి అభినందనలు తెలిపిన భాజాప తల్లాడ మండల నాయకులు



**తల్లాడ ఏప్రిల్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**

ఖమ్మం జిల్లా కోర్టు నందు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ తొండపు వెంకటేశ్వరరావు ని వారి ఛాంబర్ లోకలిసి శాలువాతో సత్కరించి అభినందించినారు శ్రీ వెంకటేశ్వర రావు తల్లాడ మండల వెంగన్నపేట గ్రామ వాసులు కావటం వారు జిల్లాలోనే అత్యున్నత న్యాయవాదుల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగాఎన్నిక కావడం హర్షణీయము అభినందనీయమని తల్లాడ మండలానికి వెంగన్నపేటగ్రామానికి ఖమ్మం జిల్లాకే గర్వకారణమనివారిని కొనియాడుతూ అభినందించినారు ఈకార్యక్రమం లొపాల్గొన్న ఆపతి వెంకట రామారావు గాధ కృష్ణారావు పెరిక కిరణ్ గౌడ్ చల్లా నరేష్ రాయల రమేష్ సంగీతం సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు


# కుర్నవల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్



**తల్లాడ, ఏప్రిల్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** కుర్నవల్లి సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరకి రైతులందరూ వడ్లను అమ్ముకొని అధిక లాభం పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు. సొసైటీలో రైతులకు కావాల్సిన బస్తాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ఏఈఓ త్రివేణి డైరెక్టర్లు శీలం వెంకటేశ్వర్ రెడ్డి పోతురాజు కోటయ్య, గోరెంట్ల హక్కులు, అన్నం కోటారెడ్డి ఐలూరు శ్రీనివాస్ రెడ్డి గంటల వెంకటాచారి కట్టా దుర్గారావు ్య కుర్నవల్లి రైతు సోదరులు, సొసైటీ అధికారులు,ఐకేపీ సంఘాల మహిళలు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లి

# అన్నారుగూడెంలో... నేడు అంకమ్మ జాతర ప్రారంభం.

- దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి...



**తల్లాడ ఏప్రిల్ 09, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్..** తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ,మద్దిరావమ్మ, మహాలక్ష్మమ్మల మహా జాతర. నేటి నుండి ప్రారంభమని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడి చేశారు.

ఈనెల 10 వ తారీకు నుండి 14 వ తారీకుఖు వరకు గురు,శుక్ర,శని,ఆది,సోమ వారాలలో జరగనుందని ఈ జాతర మహోత్సవాలకు సుదూర ప్రాంతాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల నుండి ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ,కంచికచర్ల, భద్రాచలం,వాజేడు, కుక్కునూరు,కూనవరం ఇల్లందు,మహబూబాద్, వరంగల్,కొత్తగూడెం, సత్తుపల్లి,తిరువూరు, ఖమ్మం,కోదాడ,మధిర, ఎర్రుపాలెం,జూలూరుపాడు, చంద్రుగొండ,కారేపల్లి, కామేపల్లి,ఏన్కూర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఐదు రోజులు పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలు కని,విని ఎరగని రీతిలో జరుగుతాయని.అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు ఉంటాయని.జాతరలో ఎటువంటి అవాంతరనీయమైన సంఘటనలు జరగకుండా ప్రత్యేక వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అంతేకాకుండా 12,13,14 ఈ మూడు రోజులు పాటు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్,హెల్త్ క్యాంపు తదితర ఏర్పాట్లు చేసామని ప్రతి ఒక్కరు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని భక్తులను ఆయన కోరారు. బుధవారం ముందస్తుగా జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం జాతర షెడ్యూల్ ను పత్రికా విలేకరులకు ఆయన తెలియజేశారు.

గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యశ్వర శర్మ మంత్రోచ్చారణతో ఆలయ ప్రాంగణం తోరణపాకులతో అలంకరణ చేయబడుతుందని అదేవిధంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.గురువారం సాయంత్రం 6.0 గంటల నుండి శుక్రవారం సాయంత్రం 8.0 గంటల వరకు దాదాపు 24 గంటలకు పైగా అమ్మవార్ల మహా ఊరేగింపు కార్యక్రమం నిర్విరామంగ భారీ భక్త జన సందోహంతో పెద్ద ఎత్తున జరుగుతుందని,తదుపరి షెడ్యూల్ యధావిధిగా ఉంటాయని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,జాతర కమిటీ వాలంటీర్స్,అంకమ్మ తల్లి భక్త బృందం,గ్రామ పెద్దలు,కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు..

## నేడు జెడ్పి లో వీర నారీమణుల సదస్సు : జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ 9 :** మహిళలు , విద్య బి చట్టాలు , పరిష్కార మార్గాలు అనే అంశాలపై వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలు లో తలపెట్టిన సదస్సుకు హాజరు కావాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ ను బుధవారం సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , సమితి నాయకులు జ్యోతి ,స్పందన ,విజయలక్ష్మి, త్రివేణి, పీ. లక్ష్మి, కవిత ,లలిత, ఝాన్సీ ,ప్రమీల లు ఆహ్వానం పలికారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ శ్రీజ , డి ఆర్ డి ఏ పిడి. సన్యాసయ్య , ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డిడి. విజయలక్ష్మి , డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి లను కూడా కలుసుకుని , సదసు కు రావాలని ఆహ్వానం పలికారు. ఈనెల పదవ తేదీ నుండి మహనీయుల జయంతి మాస ఉత్సవాలను పురస్కరించుకొనీ ఈ సదస్సు నిర్వహిస్తున్నమని పదవ తేదీన , గురువారం ఉదయం 10 గంటల నుంచి ఈ సదస్సు ప్రారంభమవుతుందని ప్రకటించారు. సదస్సు కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ , దక్షిణాది జేఏసీ చైర్మన్ , మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ఉస్మానియా గాలి వినోద్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు . మ హిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని సమితి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## ఈనెల 10 న ఖమ్మంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవం...

వీరనారీమణుల ఆశ సాధన సమితి ఆధ్వర్యంలో..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఈనెల 10వ తేదీన వీరనారిమల ఆశా సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం లోని నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువార%శ్రీ% ఉదయం 10.30 గంటలకు పూలే జయంతి ఉత్సవ వేడుక ఘనంగా నిర్వహిస్తున్నట్లు %టానూరా% రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రూ నాయక్ పేర్కొన్నారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ వినోద్ కుమార్, ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా ద్వారా జోహారా, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ యమునా కాట్రగడ్డ, డాక్టర్ ధాత్రి లు హాజరు కానున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు..

### తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల.......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం
- అమ్మాయిలను బాగా చదివించాలి
- సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం
- సారథినగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, ఏప్రిల్ -09 :**ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారథి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.

ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు.


మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు.

అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 25వసంతాల రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన పువ్వాడ..

**ఈనెల ఏప్రిల్ 27 వరంగల్ లో జరుగు బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి మాజీ మంత్రి పువ్వాడ..**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.మమత హాస్పిటల్ క్యాంపస్ అజయ్ కుమార్ ఇంటికి వద్ద ఖమ్మం నియోజకవర్గం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

కేసిఆర్ ఆదేశాలతో కేటీఆర్ ఆధ్వర్యంలో సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని మాజీ మంత్రి పువ్వాడ అన్నారు.

రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి వస్తారని మన ఖమ్మం నియోజకవర్గం నుండి 10000వేల మందిని తరలించి సభను జయప్రదం చేయాలని కోరారు.సభ అనంతరం ఆన్ లైన్ మెంబర్షిప్ కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు.

మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో పిడికెడు మందితో పెట్టిన %ట=రా% పార్టీ 2025 నాటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీనేని అన్నారు.

2000వ సంవత్సరంలో మొదలుపెట్టిన ఉద్యమం ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన చావునోట్లో తలపెట్టి 2014 తెలంగాణ సిద్ధించే వరకు పోరాడారు.

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ప్రాజెక్టుల విషయంలో నిరుద్యోగుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది.తాగు నీరు కోసం ఎన్నో ఇబ్బంది పడ్డాము.

2014లో తెలంగాణ ఏర్పడి తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీరు,తాగునీరు, 24గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు.

మిషన్ భగీరథ పథకంలో తాగునీరు,మిషన్ కాకతీయ పథకంలో చెరువులను తవ్వించి తెలంగాణలో కొత్త ప్రాజెక్టులు కట్టి కట్టించి చెరువులు నింపి దండగ అన్న వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.

ఇప్పుడు ఈ ప్రభుత్వం కేసీఆర్ చేసిన పనులు పథకాలు కానరాకుండా చేరిపేసే కార్యక్రమం చేస్తుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆటకెక్కాయ్, మహిళలకు మహాలక్ష్మి పథకం,పెంచాల్సిన పెంక్షన్లు,కల్యాణలక్ష్మి తులం బంగారం,ఆడపిల్లలకు స్కూటీలు కోసం ఎదురుచూపులు ఇవ్వన్నీ రోజులు గడుపుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి మాకు అప్పచెప్పారు అని అబద్దాలు చెపుతున్నారు.

మసీద్ హిమామ్లకు,మౌజంలకు జీతాలు లేవు,పురోహితులుకు దూపదీపా నైవేద్యం లేదు.

రైతులకు రుణమాపి అంతా చేసేసాం అన్ని చేతులు దులుపులున్నారు,రైతు భరోసా టకి టకి మని పడుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పి దాన్ని కూడా కొందరికే ఇచ్చి చేతులు ఎత్తేశారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, జేఏసీ తిరుమలరావు, సుగుణరావు, మెంతుల శ్రీశైలం,హరిప్రసాద్, కార్పొరేటర్లు,మాజీ సర్పంచ్లు,ఎంపిటీసీలు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి...




- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు.

ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి...




- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం చేయాలి.
- అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, ఏప్రిల్- 09**పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అటవీ, రెవెన్యూ భూముల సమస్యలపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టామన్నారు. పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రవేశ ద్వారం సిద్ధమవుతున్నట్లు అన్నారు. ప్లాట్ ఫామ్స్, రిషిప్షన్ సెంటర్, సఫారీ కోసం అంతర్గత రోడ్లు, సోలార్ వాటర్ తదితర సౌకర్యాల కల్పన జరుగుతున్నట్లు అన్నారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనదర్శిని కార్యక్రమం క్రింద వందలాది విద్యార్థులు పులిగుండాల సందర్శించారన్నారు. జమలాపురం ఎకో టూరిజం పార్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాకులు, సెక్యూరిటీ క్యాబిన్, వసతుల కల్పన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల లో ఇటీవల అగ్ని ప్రమాదం కావాలని చేసిందని, కేసు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. హరితనిధి తో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కి చర్యలు చేపట్టామన్నారు.

సీఏ భూముల అప్పగింతలో సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. 201 హెక్టార్ల సిఏ భూములు ఇచ్చినట్లు, ఇంకనూ 122 ఎకరాల సిఏ భూమి అప్పగించాల్సి ఉందన్నారు. ముచ్చర్ల, సింగరేణి, గుబ్బకుర్తి సిఏ బ్లాకుల్లో సమస్యలు ఉన్నట్లు, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

జిల్లాలో 23 వైల్డ్ లైఫ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల గిరిజనులకు ఆర్వోఎఫార్ పట్టాలు ఇచ్చిన చోట బోర్లు మంజూరు చేసినట్లు, సోలార్ లైన్ కి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా పులిగుండాల ఎకో టూరిజం పై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఎఫ్డివో మంజుల, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

- భూసేకరణ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతం చేయాలి
- సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమస్యలు పరిష్కరించాలి.
- నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్- 09:**

నేషనల్ హైవే పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ హైవే ప్రాజెక్టుల పూర్తికి కావాల్సిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా సమస్యలు, పెండింగ్ భూసేకరణ, పనుల అడ్డగింత ఎక్కడైనా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ జరిగిన చోట పంటలు ఉంటే, పంట కోతల వరకు అగాలన్నారు. ఆర్బిటిషన్ పెట్టి, సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రభుత్వ భూమి, ప్రయివేటు భూ యజమానులు భూసేకరణకు అంగీకరించిన చోట పనులు చేపట్టి వేగంగా పూర్తిచేయాలన్నారు. భూనిర్వాసితులకు కేటాయించిన భూమి వద్ద లే అవుట్ బోర్డులు పెట్టి, ఏర్పాటుచేయనున్న వసతుల గురించి తెలియజేయాలన్నారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జనావాసాల దగ్గరలో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టైం బాండ్ పెట్టుకొని, పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

సింగరేణి ప్రభావిత కిష్టారం గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్లాంటేషన్, స్ప్రెయింగ్ తదితర పనులు పూర్తిచేయాలన్నారు. పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, సింగరేణి జీఎం శాలం రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్- 09:**ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ,



అధికారులు తదితరులు ఉన్నారు.